ఘనంగా ఎమ్మెల్యే పోచారం పుట్టినరోజు వేడుకలు

పొతంగల్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జలాల్‌పూర్‌లో పీబీఆర్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం

కోటగిరి/వర్ని/ చందూర్, రుద్రూర్, ఫిబ్రవరి 10 : బాన్సువాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. కోటగిరి, పొతంగల్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో జడ్పీటీసీ శంకర్‌పటేల్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎజాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని మండలకేంద్రంతోపాటు జలాల్‌పూర్‌లో నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం జలాల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన పీబీఆర్ క్రికెట్ టోర్నమెంటును బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. వర్నిలో బీఆర్ఎస్ నాయకులు అన్నదానం చేశారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, వర్ని జడ్పీటీసీ సభ్యుడు బర్దావల్ హరిదాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగపూడి గోపాల్, సర్పంచ్ అనితా వెంకాగౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

చందూర్, మోస్రాలో ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో రుద్రూర్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు బంధు సమితి మండల కన్వీనర్ సంగయ్య, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, లక్ష్మణ్, పోశెట్టి, రఘు పాల్గొన్నారు.

చందూర్‌లో...

ఎమ్మెల్యే పోచారానికి శుభాకాంక్షలు తెలుపుతున్న రుద్రూర్ నాయకులు

వందేమాతరం పాఠశాల వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న పాఠశాల విద్యార్థులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10 : మండలకేంద్రంలోని వందేమాతరం ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అమెరికా నుంచి క్యాన్సర్ నిపుణుడు, ఎన్ఆర్ఐ మెడికల్ అండ్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ కొండ్రగుంట బుచ్చయ్య హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. మండలకేంద్రంలో 42 ఏండ్ల క్రితం ఇంగ్లిష్ మీడియం పాఠశాలను ప్రారంభించి, ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత వందేమాతరం పాఠశాలకు దక్కిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జయసింహాగౌడ్, ఎంఈవో రాజాగంగారాం, కరస్పాండెంట్ మాధ్యూస్, ప్రిన్సిపాల్ విక్రాంత్, ఉపాధ్యాయులు, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుస్తీపోటీలో తలపడుతున్న మల్లయోధులు, తిలకించేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు

ఆకట్టుకున్న కుస్తీపోటీలు

చందూర్, ఫిబ్రవరి 10 : మండలకేంద్రంలో అల్లమాప్రభు ఆలయ ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు బరిలో నిలిచారు. కుస్తీపోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గెలుపొందిన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు.

ఓటు హక్కుపై అవగాహన

సారంగాపూర్, ఫిబ్రవరి 10 : నగర శివారులోని గూపన్‌పల్లి జడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థులకు ఓటు హక్కుపై శనివారం అవగాహన కల్పించారు. హెచ్ఎం శకుంతలాదేవి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి స్టూడెంట్ క్యాబినెట్ ను ఎన్నుకున్నారు. ఓటు హక్కుపై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, జయసాగర్, కృష్ణారెడ్డి, శ్రీరామలక్ష్మణ్, నాయని అంజయ్య, ఉమాదేవి, ఘనపురం దేవేందర్ పాల్గొన్నారు.

'సొసైటీ చైర్మన్‌పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు'

సిరికొండ, ఫిబ్రవరి10 : సిరికొండ సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని వైస్ ఎంపీపీ తోట రాజన్న అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గంగారెడ్డిపై అవినీతి ఆరోపణలు చేసే ముందు నిరూపించాలని అన్నారు. డైరెక్టర్లు ఉన్న గ్రామాల్లోకి సొసైటీ చైర్మన్ తరపున బీఆర్ఎస్ నాయకులం వస్తామని, అవినితీ ఆరోపణలను రుజువు చేయాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో తూంపల్లి సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, మాజీ సర్పంచ్ గాదారి నర్సారెడ్డి, తీనేటి నర్సారెడ్డి పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా అథాంగ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీలో పాల్గొన్న టోల్‌ప్లాజా, అథాంగ్ కంపెనీ సిబ్బంది

ఇందల్వాయి, ఫిబ్రవరి 10 : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా టోల్‌ప్లాజా అథాంగ్ ఆధ్వర్యంలో మండలంలోని డిచ్‌పల్లి సీఎన్‌సీ నుంచి ఇందల్వాయి టోల్‌ప్లాజా వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ కిరణ్‌కుమార్ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదాలకు గురైన వారు అథాంగ్ కంపెనీ ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రావు, టోల్‌ప్లాజా మేనేజర్ జలపతి తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ పోటీల్లో ఫుడ్ సైన్స్ కళాశాల విద్యార్థి ప్రతిభ

రుద్రూర్, ఫిబ్రవరి 10 : ఖమ్మం జిల్లా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడాపోల్లో రుద్రూర్ ఫుడ్ సైన్స్ కళాశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబర్చాడు. ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో రుద్రూర్ ఫుడ్ సైన్స్ కళాశాల నుంచి 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బాలకృష్ణ 400మీ., 800మీ., 1500మీ., 3000మీటర్లలో ప్రథమ బహుమతి, 100 మీటర్లలో ద్వితీయ బహుమతి సాధించాడు. బాలకృష్ణను కళాశాల అధ్యాపకులు శనివారం అభినందించారు.

ఇద్దరు కిడ్నాపర్ల అరెస్టు

- గత సంవత్సరంలో జరిగిన కిడ్నాప్‌నకు వీరే కారకులు..
- హైదరాబాద్‌కు చెందిన ఒకే వ్యక్తికి ఇద్దరి చిన్నారుల విక్రయం

నిందితులు ద్యవన సాయమ్మ, ధూళిగ సాయిలు

రుద్రూర్, ఫిబ్రవరి 10 : గతేడాది జరిగిన ఓ కిడ్నాప్ తోపాటు ఈనెల 4వ తేదీన జరిగిన కిడ్నాప్ కేసు మిస్టరీ శనివారం రాత్రి వీడింది. సీఐ జయేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. 2023, సెప్టెంబర్ 23న అక్బర్‌నగర్‌లోని డబుల్‌బెడ్‌రూం వద్ద ఉండే గోసంగి దుర్గవ్వ, ఆమె మూడు నెలల కుమారుడు కాశీరాంపై రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యం కేసు నమోదైంది. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో గోసంగి దుర్గవ్వ మృతదేహం మహారాష్ట్రలోని బిలోలి శివారులో లభ్యమైంది. కానీ ఆమె కుమారుడి ఆచూకీ తెలియలేదు.

ఇదిలా ఉండగా.. ఈనెల 4వ తేదీన నిజామాబాద్ రూరల్‌స్టేషన్ పరిధిలో ఏడాదిన్నర వయసున్న గణేశ్ అనే బాలుడు కూడా కిడ్నాప్‌నకు గురయ్యాడు. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు సీసీ కెమెరాల పుటేజీల ద్వారా పెంటకుర్దూ గ్రామానికి చెందిన ద్యవన సాయమ్మ, బోధన్‌లోని పాండు ఫారానికి చెందిన ధూళిగ సాయిలును అదుపులోకి విచారణ చేపట్టారు. గణేశ్ అనే బాలుడిని తామే కిడ్నాప్ చేసినట్లు ద్యవన సాయమ్మ, ధూళిగ సాయిలు ఒప్పుకున్నారు. కిడ్నాప్ చేసిన బాలుడిని హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి లక్ష రూపాయలకు విక్రయించారు.

దుర్గవ్వను చంపి, కాశీరాంను కిడ్నాప్ చేసి..

కాశీరాంను కిడ్నాప్ చేసేందుకు ద్యవన సాయమ్మ, ధూళిగ సాయిలు పథకం పన్నారు. ఇందులో భాగంగా దుర్గవ్వతోపాటు ఆమె భర్త సాయిలు, మూడు నెలల కుమారుడు కాశీరాంను మహారాష్ట్రకు తీసుకెళ్లారు. సాయిలుకు బాగా మద్యం తాగించారు. దుర్గవ్వను చంపి ఆమె వద్ద ఉన్న కొడుకును కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి లక్ష రూపాయలకు విక్రయించారు. ఈ రెండు కిడ్నాప్‌లు తామే చేసి, హైదరాబాద్‌లోని ఒకే వ్యక్తికి విక్రయించామని ద్యవన సాయమ్మ, దూళిగ సాయిలు విచారణలో ఒప్పుకున్నట్లు సీఐ జయేశ్‌రెడ్డి, రుద్రూర్ ఎస్సై మహేందర్ తెలిపారు.

కేసును ఛేదించారు ఇలా..

ఈనెల 4న కిడ్నాప్ గణేశ్ అనే బాలుడు కిడ్నాప్ కాగా.. ఇందుకు సంబంధించిన సీసీ టీవీ పుటేజీలను నిజామాబాద్ పోలీసులు రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌కు సైతం పంపారు. ఈ పుటేజీలను దుర్గవ్వ భర్త సాయిలుకు చూపించారు. తనకు మద్యం తాగించి, తన కుమారుడిని కిడ్నాప్ చేసింది వీరేనని గుర్తించాడు. దీంతో పోలీసులు వీరిని శనివారం రాత్రి అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. కిడ్నాప్ అయిన చిన్నారుల ఆచూకీ తెలుసుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు సీఐ వెల్లడించారు.

అప్రమత్తంగా ఉండాలి

ధర్పల్లి/ ఇందల్వాయి/ జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 10 : జిల్లాలో చిన్నారుల కిడ్నాప్‌లు, సోషల్ మీడియాలో కిడ్నాప్‌లకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో పోలీసులు పలు గ్రామాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కిడ్నాప్ ఘటనలు జిల్లాలో కలకలం రేపుతున్నాయని, పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఏఐకేఎంఎస్ నాయకులు అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ గ్రామ కార్యదర్శి సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నత పాఠశాలకు వెళ్లి అవగాహన కల్పించారు. విద్యార్థులు బయటికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇందల్వాయి మండలకేంద్రంలోని కమాన్ వద్ద గ్రామస్తులకు సీఐ మల్లేశ్ అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో కొత్తగా వచ్చిన వ్యక్తుల వివరాలను తెలుసుకోకుండా దాడులు చేయవద్దని సూచించారు. సీపీ ఆదేశాల మేరకు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు ఎస్సై తిరుపతి అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాల్లో కిడ్నాప్‌లపై వస్తున్న తప్పుడు వార్తలు, గుర్తుతెలియని వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న మధుమిత కుటుంబీకులు

ఆలయ అభివృద్ధికి విరాళం

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 10 : మండలంలోని తొర్లికొండలో ఉన్న స్వయంభు శిలాతీర్థ వేంకటేశ్వర స్వామి ఆలయానికి అదేగ్రామానికి చెందిన కాట్‌పల్లి పండిత మధుమిత, చైత్ర కుటుంబీకులు విరాళం అందజేశారు. ఆలయంలో పూజలు చేసి, రూ. 1.16 లక్షలు విరాళం అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

చాక్లెట్ ఆశచూపిన దుండగులు.. తప్పించుకున్న విద్యార్థిని

ఎడపల్లి, ఫిబ్రవరి 10: ఎమ్మెస్సీ ఫారంలో చాక్లెట్ ఆశ చూపిన గుర్తు తెలియని దుండగుల బారి నుంచి ఓ విద్యార్థిని తప్పించుకున్నది. విద్యార్థిని, గ్రామస్తులు తెలిపిన వివరాలు.. ఎమ్మెస్సీ ఫారం గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని జైతాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నది. శుక్రవారం పాఠశాల వదిలిన తర్వాత ఇంటికి వెళ్లే క్రమంలో ఎమ్మెస్సీ ఫారం శివారు ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు అటకాయించి చాక్లెట్ తీసుకోవాలని కోరారు. అనుమానం వచ్చిన విద్యార్థిని నిరాకరించి పారిపోయి ఇంటికి చేరుకున్నది. శనివారం ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులకు తెలిపింది. విద్యార్థులంతా గుంపులుగుంపులుగా రావాలని, ఒక్కొక్కరుగా రావొద్దని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower : **Ade Lavanya** W/o Ade Praveen Kumar, Age 43 Yrs, Occ:Business, R/o H.No.3-10-6, KasabGally, Nizamabad mortgage of the schedule referred property of **Ade Praveen Kumar** S/o Ade Narsaiah. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my Client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the part of Open Plot No.111 (towards Northern side) lies in Sy No.54/ఆ of Nizamabad shivar, Mandal and District Nizamabad, admeasuring 139.34 Sq. Yds or 116.50 Sq.Mtrs situated in Ward No.1, Block No.12 at Vinayak Nagar, Nizamabad, within the limits. of Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub dist. Nizamabad and Regn.Dist Nizamabad [Subject matter of the Regd.Sale Deed Doct No.4559/2022 Dt.29.04.2022)

AS BOUNDED BY:

North: 30'-0" wide road,**South**:Remaining part of Plot No. 111 of Sri Ade Praveen Kumar, **East** : 30-0" wide road,**West:** Plot No.112.

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

పాలకోసం వచ్చి చోరీ

రెంజల్, ఫిబ్రవరి 10: కందకుర్తిలో శనివారం పాల కోసం ఇంటికొచ్చిన ఇద్దరు మహిళలు బంగారాన్ని దొంగిలించినట్లు బాధిత మహిళ భర్త అకుల సాయినాథ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం.. ఆకుల సాయిలు కుటుంబసభ్యులు బంధుల పెండ్లికి వెళ్లేందుకు ఐదు తులాల బంగారం నగలు బీరువా నుంచి బయటికి తీశారు. అదే సమయంలో రోజులాగే పాలు కొనుగోలు చేసేందుకు చుట్టు పక్కవారైన ఇద్దరు మహిళలు ఇంట్లోకి వచ్చారు. వారు వెళ్లిన తర్వాత చూడగా బంగారం కనిపించలేదు. బోధన్ రూరల్ సీఐ నరేశ్‌కుమార్, రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ వివరాలను సేకరించారు. ఆధారాలను క్లూస్ టీం సేకరించింది. అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మాక్లూర్ మండలం ముత్యంపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరయ్యారు. సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనులు చేశారు. వేల్పూర్, రెంజల్ మండలాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. – మాక్లూర్/వేల్పూర్/రెంజల్, ఫిబ్రవరి 10

సాలూరా మండల కేంద్రంలోని ఒంటె హనుమాన్ మందిరం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శుక్రవారం బోధన్ ఎంపీపీ బుద్ధెసావిత్రీ రాజేశ్వర్ భూమి పూజ చేశారు. సాలూర తహసీల్దార్ మల్లయ్య, సహకార సంఘం చైర్మన్ అల్లే జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. – బోధన్ రూరల్, ఫిబ్రవరి 10

పనుల్లో కొరవడిన నాణ్యత

- రూ.12 కోట్లతో రోడ్డు విస్తరణ, మురికి కాలువల నిర్మాణం
- ఇసుకకు బదులుగా కంకర పొడి వినియోగం
- పనులు పూర్తికాకముందే పగుళ్లు
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు

డివైడర్‌కోసం వేసిన బెడ్‌కు ఏర్పడ్డ పగుళ్లు

నందిపేట్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలో రూ. 12 కోట్ల వ్యయంతో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడింది. అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుండడంతో కంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నాడు. మండల కేంద్రంలో వివేకనందా చౌరస్తా నుంచి నంది విగ్రహం వరకు రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనుల్లో నాణ్యత కొరవడింది. నిబంధనల ప్రకారం సగం ఇసుక, సగం కంకర పొడి కలపాల్సి ఉంది. పూర్తిగా కంకర డస్ట్‌నే వినియోగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా 1400 మీటర్ల మురికి కాలువ నిర్మాణం కానుంది. ఇప్పటివరకూ 900 మీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. నిర్మాణం చేపట్టిన చోట పది రోజులు క్యూరింగ్ చేయాల్సి ఉండగా నీళ్లు పట్టలేదన్న ఆరోపనలున్నాయి. డివైడర్ కోసం వేసిన బెడ్డు ఇప్పటికే పగుళ్లు ఏర్పడి కూలిపోతోంది. పూర్తిగా కంకర పౌడర్ నిర్మాణం, క్యూరింగ్ లేకపోవడంతో నిర్మాణం పూర్తికాకముందే ధ్వంసం అవుతోంది.

అధికారులు పట్టించుకోవడం లేదు

దగ్గరుండి పనులు చేయించాల్సిన అధికారులు పర్యవేక్షించడం లేదు. కంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నాడు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలి.

- నూకపల్లి శేఖర్ రెడ్డి, స్థానికుడు

క్యూరింగ్ లేకపోతే పగుళ్లు వస్తాయి

నిర్మించిన మురికి కాలువలకు క్యూరింగ్ జరగడం లేదు. ఎండల తాకిడికి పగుళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. నిబంధనలు పట్టించుకోకుండా పనులు చేస్తున్నారు. నాణ్యతపై ఉన్నతాదికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

- సయ్యద్ హుస్సేన్, మండల కోఆప్షన్ సభ్యుడు

నాణ్యతగా జరిగేలా చూస్తాం

నిబంధనల ప్రకారం 50 శాతం ఇసుక, 50 శాతం డస్ట్ కలుపుకోవచ్చు. పూర్తిగా డస్ట్ కాకుండా ఇసుక కలిపేలా చర్యలు తీసుకుంటాం. నాణ్యతగా పనులు జరిగేలా చూస్తాం. స్థానికుల నుంచి ఫిర్యాదులు రాగానే కంట్రాక్టర్‌కు చెప్పాం. క్యూరింగ్ కూడా చేయిస్తాం.

- రఘు, ఏఈ, ఆర్అండ్‌బీ

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

విద్యార్థుల తల్లిండ్రులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్న కొంపెల్ల మాధవీలత

ఘనంగా 'శ్రీ విజయసాయి' వార్షికోత్సవం

బోధన్, ఫిబ్రవరి 10: బోధన్ పట్టణంలో శ్రీ విజయసాయి హైస్కూల్ వార్షికోత్సవం 'ప్రేరణ' శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. 10వ తరగతి విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలుపుతూ గురుదక్షిణ' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎస్సీ పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన 18 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.2,700 చొప్పున నగదు ప్రోత్సాహకాలను హైస్కూల్ యాజమాన్యం అందించింది. వీటిని ముఖ్యఅతిథిగా హాజరైన వ్యక్తిత్వ వికాస నిపుణురాలు, హైదరాబాద్‌కు చెందిన విరించి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ కొంపెల్ల మాధవీలత విద్యార్థులు తల్లిదండ్రులకు అందజేశారు. బెస్ట్ అవుట్‌గోయింగ్ విద్యార్థులు సీహెచ్ కీర్తన, పి.లోకేశ్‌కు శ్రీ విజయసాయి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్ అవార్డులను అందించారు. కార్యక్రమంలో హైస్కూల్ మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, హైస్కూల్ యాజమాన్యం ప్రతినిధులు ప్రసూన, సువర్చల, శ్రీ విజయసాయి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఎస్.కల్పన తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి10: ఈనెల 13వ తేదీన నల్గొండలో నిర్వహించనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డితో కలిసి ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శనివారం పరిశీలించారు.
- బోధన్ రూరల్, ఫిబ్రవరి 10: బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డికి బాన్సువాడలోని ఆయన స్వగృహంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వీఆర్‌దేశాయి, పార్టీ నాయకులు బుద్ధె రాజేశ్వర్, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.
- కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 10: స్వయం సహాయక సంభ్యులకు ఎస్‌బీఐ బ్యాంకులో స్వయం సిద్ధ రుణాలు ఇస్తున్న విధంగానే అన్ని బ్యాంకుల్లోనూ ఈ పథకం కింద రూ.5 లక్షల రుణాలు అందించే విధంగా బ్యాంకర్లతో మాట్లాటాలని కోరుతూ డీఆర్డీవో చందర్‌నాయక్‌కు ఏపీఎం కుంట గంగాధర్ ఓలేఖ ద్వారా శనివారం విన్నవించారు.
- కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం స్వామి నాథన్‌కు భారత రత్న ఇచ్చి చేతులు దులుపుకోకుండా ఆయన చేసిన సిఫారసులను అమలు చేయాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వామి నాథన్ సిఫారసులను అమలు చేస్తామని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ అమలు చేయలేదని గుర్తు చేశారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్ పాల్గొన్నారు.
- బాల్కొండ, ఫిబ్రవరి 10: పిల్లల కిడ్నాప్ సంఘటనలు ఎక్కువయ్యాయని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శంకర్ సూచించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
- ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి10: పాఠశాలల వద్ద పోలీసులు నిఘా పెంచాలని ఏఎస్సై గునవంత్ రావుకు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు.
- రెంజల్, ఫిబ్రవరి 10: పిల్లలను కిడ్నాప్ పుకార్లను నమ్మొద్దని బోధన్ రూరల్ సీఐ నరేశ్‌కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం కందకుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం, తెలుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై ఉదయ్‌కుమార్, హెచ్ ఎంలు ఖాజమొహినుద్దీన్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- మోర్తాడ్, ఫిబ్రవరి10: మండల కేంద్రంలోని ముసలమ్మ చెరువు పంట కాలువ సమస్యను పరిష్కరించేందుకు నిధులు మంజూరు చేయాలని శనివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.
- నవీపేట,ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయ వంతం చేయాలని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాయక్‌వాడి శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆ